WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వృత్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

మంగళవారం 1 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం

# నయీామ్ నగర్ బ్రిడ్జిపై "పొలిటికల్ వార్"

## దానిని నిర్మించిన క్రెడిట్ మాది అంటే కాదు మాది

## బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య అగ్గి రాజేసిన కేటీఆర్ వాక్యాలు

## చీరే, గాజులు, పూలతో ఎమ్మెల్యే రాజేందర్ సవాల్

## కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట

## అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత వాతావరణంలో నగరం




**హన్మకొండ, సెప్టెంబర్30(ప్రజా జ్యోతి):**

హనుమకొండ నయీామ్ నగర్ బ్రిడ్జిపై ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయి. ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సమీక్ష సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య పచ్చ గడ్డి వేస్తే బగ్గు మనే అంత రగడ ప్రారంభమైంది. కేటీఆర్ వ్యాఖ్యలకు దీటుగా ఆదివారం ఉదయం 10 గంటలకు నయీామ్ నగర్ బ్రిడ్జి పైకి కేటీఆర్ చర్చకు రావాలి అని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసరడం ఆదివారం 10 గంటలకు రాజేందర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి చీర, గాజులు, -మిగతా2లో



# అది ఆఫీసా? ఇల్లా?

## కార్యాలయంలోని గదిలోనే అటెండర్ నివాసం

## ఇష్టారాజ్యంగా వాజేడు ఎంపీడీవో సిబ్బంది తీరు

## సమయపాలన పాటించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు

**వాజేడు**

వాజేడు ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల సమయపాలన పాటించకపోవడంతో నిత్యం వివిధ సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. సోమవారం ఉదయం 10గంటలు దాటినా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్ సహా ఎవరూ రాకపోవడంతో ఆ గదిలో అటెండర్ సాయిబాబు టేబుల్‌పై దర్జాగా కాళ్లుపైకి పెట్టుకొని నిద్రిస్తుండడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నది. అంతేగాక హాల్ సమీపంలోని ఒక గదిని నివాస గృహంగా మార్చుకున్నాడు. కార్యాలయం ఆవరణ, మీటింగ్ హాల్ పరిసరాలు అధ్వానంగా మారగా శుభ్రం -మిగతా2లో

## నయీమ్ నగర్ బ్రిడ్జిపై "పొలిటికల్ వార్"...

-మొదటి పేజి తరువాయి

పూలు పట్టుకొని రావడం కేటీఆర్ నైయీమ్ నగర్ బ్రిడ్జి బిఆర్ఎస్ నాయకులు నిర్మించారని స్థానికలతో చెప్పిస్తే పూలాభిషేకం చేస్తాం లేకపోతే చీర గాజులు పూలు తీసుకోవాలని అని విమర్శించడంతో మరింత అగ్గికి ఆజ్యం పోసినట్టు అయింది. ఆదివారం రోజు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు దీటుగా సోమవారం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కార్యకర్తలతో కలిసి వాస్తవాలు ప్రజలకు వివరిస్తామంటూ మీడియాతో బ్రిడ్జి మీదికి రావడం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతున్న సమయంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బిఆర్ఎస్ కార్యకర్తల వద్దకు రావడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది రెండు పార్టీల నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను దూరంగా తీసుకువెళ్లేందుకు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి కొంత సమయం తర్వాత వదిలేసారు. అయితే తమ మీడియా సమావేశం నిర్వహిస్తున్న సమయంలో కాంగ్రెస్ శ్రేణులు వచ్చి తమపై దాడి చేస్తే పోలీసులు తమనే అరెస్టు చేయడం ఏంటి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు సమస్య సద్దుమణిగినట్టుగా ఉన్న పరిస్థితి ఎక్కడి వరకు దారితీస్తుందోనని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## కనిపించనున్న రింగ్ ఆఫ్ ఫైర్

**హైదరాబాద్ :** భూమి, సూర్యుని మధ్య చంద్రుడు వెళ్ళినప్పుడు సూర్య గ్రహణం ఏర్పడుతుంది. ఈ సమయంలో సూర్యుడు పూర్తిగా కానీ పాక్షికంగా కానీ భూమికి కనిపించదు. ఈ ఖగోళ ఘటనను సూర్యగ్రహణం అని అంటారు. ఈ ఏడాది(2024) రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఈ ఏడాదికి ఇదే చివరి సూర్యగ్రహణం కూడా. సూర్యగ్రహణం ఏర్పడినప్పుడల్లా ఆకాశంలో కొన్ని అరుదైన దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి. వీటిలో రింగ్ ఆఫ్ ఫైర్ కూడా ఒకటి. ఈసారి కూడా సూర్యగ్రహణం సమయంలో సూర్యుడు చుట్టూ అగ్ని వలయంలా కనిపించానుంది. ఈ అరుదైన దృశ్యం భారతదేశంలో కూడా కనిపిస్తుందో లేదో తెలుసుకుందాం.సూర్యగ్రహణం గురించి మాట్లాడుతే మొత్తం 3 రకాలు ఉన్నాయి. మొదటి సూర్యగ్రహణాన్ని సంపూర్ణ సూర్య గ్రహణం అంటారు. సంపూర్ణ సూర్యగ్రహణంలో చంద్రుడు భూమిని పూర్తిగా కప్పేస్తాడు. ఈ సమయంలో చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉంటాడు. భూమిపై సూర్యుడి వెలుగు పడకుండా చంద్రుడు కప్పెయ్యండతో పూర్తి అంధకారం కమ్ముకుంటుంది.రెండవ గ్రహణాన్ని పాక్షిక సూర్యగ్రహణం అంటారు. ఇందులో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కవర్ చేయడు. చంద్రుడి నీడ సూర్యుడిలోని కొంత భాగాన్ని కప్పి ఉంచితే సూర్యుడి నీడ పాక్షికంగా భూమిపై పడుతుంది. ఈ పరిస్థితిని పాక్షిక సూర్యగ్రహణం అంటారు.ఈ సమయంలో సూర్యుడి కొంత భాగమే కనిపిస్తుంది. మిగతా భాగం నల్లగా ఉంటుంది.మూడవ సూర్యగ్రహణాన్ని వార్షిక సూర్యగ్రహణం అంటారు. ఇందులో చంద్రుడు సూర్యుడికి, భూమికి మధ్య చాలా దూరంలో వెళతాడు. చంద్రుని స్పష్టమైన వ్యాసం సూర్యుని కంటే తక్కువగా ఉన్నప్పుడు వార్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుందివార్షిక సూర్యగ్రహణం సమయంలో చంద్రుని నీడ సూర్యునిపై పడినప్పుడు రింగ్ ఆకారంలో దృశ్యం కనిపిస్తుంది. దీని కాంతి చాలా ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది. సైన్స్ భాషలో దీనిని యాన్యులర్ సోలార్ ఎక్లిప్స్ అని కూడా అంటారు. అయితే ప్రతి గ్రహణంలోనూ ఈ దృశ్యం కనిపించాల్సిన అవసరం లేదు. ఒక్కోసారి ఇలాంటి అరుదైన దృశ్యం ఏడాదికి ఒకసారి కనిపిస్తూ ఉంటుంది. ప్రజలు కూడా ఈ దృశ్యాన్ని ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## అది ఆఫీసా? ఇల్లా?

-మొదటి పేజి తరువాయి

చేసేందుకు వచ్చిన గ్రామ పంచాయతీ సిబ్బందిపైనా అటెండర్ దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు ప్రతిరోజూ సమయానికి రాకపోయి నా పట్టించుకునే వారు లేరని ఆరోపణలున్నాయి. ఎవరూ రాకపోయినా ఫ్యాన్లు, లైట్లు వేయడం విద్యుత్‌ను వృథా చేస్తున్నారని, గతంలో ఈ ఆఫీస్ విద్యుత్ బకాయి ఉండడంతో విద్యుత్‌శాఖ కరెంట్ సరఫరా నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయమై ఎంపీడీవో విజయను 'నమస్తే' ఫోన్లో వివరణ కోరగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

### మంథని డిగ్రీ కళాశాలలో బిఎఫ్ ఎస్ఐ కోర్సు ప్రవేశపెట్టడంపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు



**మంథని :** తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్ అండ్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ ఎస్ఐ) కోర్స్ ను ప్రవేశ పెట్టినందుకు ఎన్ ఎస్ యు ఐ మంథని నియోజకవర్గ కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి హాజరయ్యారు.కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ కోర్స్ ను విద్యార్థులకు అందిచలన్న మంత్రిగా ఆశయానికి కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు కోరారు. మంథని డిగ్రీ కళాశాలలో బిఎఫ్ ఎస్ఐ కోర్సు ప్రవేశపెట్టడంపై విద్యార్థులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పండుగ, రంగురంగుల పువ్వుల పండగ అయిన బతుకమ్మ పండుగను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి విద్యార్థినులతో కలిసి బతుకమ్మ లను తీరొక్కపూలతో అందంగా తీర్చిదిద్ది ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మంథని డివిజన్ అధ్యక్షులు కేక్కర్ల సందీప్ గౌడ్ , మండల అధ్యక్షులు జంజర్ల శైలందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ గుండా విజయలక్ష్మి పాపారావు, వేముల లక్ష్మి సమ్మయ్య,సీనియర్ నాయకులు మంథని సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్, నూకల కమల్, సాదుల శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇంటికి మూల స్తంభం మహిళలే





**-మహిళా సాధికారత అంటే ఆర్థికంగా ఉండడమే కాదు ఆరోగ్యాంగా కూడా ఉండాలి.**

**-అప్పుడే దేనినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండగలం.**

**-మహిళలకు పోషణ, పోషకహారం, పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అత్యంత అవసరం.**

**-ప్రతీ మహిళా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ) :**

మహిళా సాధికారత అంటే మహిళలు ఆర్థికంగా బలంగా ఉండడమే కాదు ఆరోగ్యాంగా కూడా ఉండాలని అప్పుడే దేనినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండగలమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో సోమవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు. పౌష్టిక ఆహార లోపం వల్ల రక్త హీనత, జనన శిశువు బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహర లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషణ, పోషకహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అభినదనీయమని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని పనులు సమర్థవంతంగా చేసుకోగలమని అన్నారు. మహిళలల్లో రొమ్ము క్యాన్సర్, గర్భశాయ క్యాన్సర్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, ఇలాంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలని లేకపోతే ప్రణాంతకం అయి ప్రాణాలకే ముప్పు వస్తుందని హెచ్చరించారు. మహిళలు ఎలాంటి భయందోళనలు లేకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీస్త్రీలు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు వైద్య సేవలు బంద్ చేసిన ఆర్ఎంపీలు,పీఎంపీలు గ్రామీణ వైద్యులు..

**టేకుమట్ల సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి న్యూస్ :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోనిఅన్ని గ్రామాలలో సోమవారం రోజున 24 గంటలువైద్యసేవలు నిలిపివేయగా,దీనికి మండలంలోనిఅన్ని మెడికల్ షాప్ లు సంపూర్ణమద్దతు తెలిపారు.మండల కేంద్రంలోఅధ్యక్షుడు సుంకరపల్లి భాస్కర్, ప్రధానకార్యదర్శి పెంట రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో అత్యవసరసమావేశం ఏర్పాటుచేయగా ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులుకత్తి సంపత్ గౌడ్ హాజరై , ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో చికెన్ గున్యా,మలేరియా, డెంగ్యూవంటివిష జ్వరాలు విజృంభిస్తుండగారోగి నాలుగైదు రోజులు సొంతవైద్యంచేసుకుని వ్యాధితీవ్రతఎక్కువ అయినతర్వాత ఆర్ఎంపీని సంప్రదించి జ్వరంఎన్నిరోజుల నుండి వస్తుందో తెలపకుండా నిజం దాచిపెట్టిప్రాథమిక చికిత్స చేయించుకుంటున్నారని, అయితే ఆర్ఎంపీలు కూడా కేవలంప్రాథమిక చికిత్సమాత్రమేచేసి ప్రభుత్వఆస్పత్రికి వెళ్ళమని తెలుపుతుండగా, రోగి నిర్లక్ష్యం కారణంగా వ్యాధితీవ్రతఎక్కువై అనుకొని ప్రమాదాలకు గురవుతున్నాడని, ఈక్రమంలో ఆర్ఎంపీ వాళ్లనేరోగిప్రమాదని గురైన ట్లునిందలు వేస్తున్నారని పేర్కొన్నారు. అయితే గ్రామాలలో నిరుపేదలకులాభాపేక్ష లేకుండాప్రాథమిక చికిత్సను అందిస్తూ వైద్యసేవలు చేస్తున్నామని, ఆర్ఎంపీలవ్యవస్థ పూర్వకాలం నుండి కొనసాగుతుందని, ఆర్ఎంపీలులేని గ్రామాలుఉండవని, వారి



సేవలు ప్రజలకు అనివార్యమని,వారి యొక్కఆవశ్యకతను గుర్తుచేశారు. అందువల్లఆర్ఎంపీ పీఎంపీలకుప్రభుత్వం శిక్షణఇప్పించి చట్టబద్ధత కల్పించాలని, అధికారులురాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలోజిల్లా ప్రచారకార్యదర్శి ఆడెపుసంపత్, సహాయ కార్యదర్శిలు గొల్లపల్లి సంతోష్ గౌడ్, కోతులరవీందర్, మ్యాదరినరేష్, మండలగౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజయ్య గౌడ్, కోశాధికారి మాచర్ల ఓదెలు,సహాయ కార్యదర్శిఎండి మక్బూల్,నరేంద్రచారి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం సిబ్బంది వేతనాలు చెల్లించాలి




**శాయంపేట సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి :**

పార్ట్ టైం సిబ్బంది వేతనాలు చెల్లించాలంటూ భూపాలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది సోమవారం గురుకుల పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు నెలలుగా మా యొక్క వేతనాలు చెల్లించక పోవడంతో పార్ట్ టైం టీచర్లు, లెక్చరర్లు కళాశాలలో పనిచేసే సబ్జెక్టు అసోసియేట్స్ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ సంక్షేమ పాఠశాలలో ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయు లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితునికి 30 వేల ఆర్థిక సహాయం



**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన వైనాల అశోక్ తండ్రి పోషాలు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న అశోకు స్నేహితులు 2005-2006 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు సోమవారం తన ఇంటికి వెళ్లి పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. నీకు తోడుగా మేమంతా ఉన్నాం అంటూ స్నేహితులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగిల సుమన్,సుమన్ (పెద్ద), తిరుపతి,మంద వెంకటేష్, మహేష్, సురేష్, రాఘవేంద్ర చారి, కర్ణాకర్, నరేష్, రఘుపతి, దేవేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## కేటిఆర్ సేన టేకుమట్ల మండల అధ్యక్షుడుగా చేలకని రాకేష్

**టేకుమట్లసెప్టెంబర్ 30 ప్రజాజ్యోతిన్యూస్ :**



కేటిఆర్సేనరాష్ట్ర అధ్యక్షులుమెంగాని మనోహర్ అదేశాల మేరకు జిల్లా కేటీఆర్సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి మరియు నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు ఆధ్వర్యంలో కేటీఆర్ సేన టేకుమట్లమండల అధ్యక్షులు చేలకాని రాకేష్ నిఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అక్రమ్, కూకట్లదేవేందర్, చేపూరిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**-సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శిమారేపల్లి మల్లేష్.**

**టేకుమట్లసెప్టెంబర్ 30 ప్రజాజ్యోతిన్యూస్ :**

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీచేయాలని టేకుమట్లతాహసిల్దార్ కి వినతిపత్రం అందించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు 40 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ అయిందన్నారు. రైతుల ప్రభుత్వం పైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు లక్షల పైన ఉన్నటువంటి రైతులందరికీ రుణమాఫీజరిగే విధంగాచర్యలు చేపట్టాలనిరెండులక్షల పైన ఉన్నడబ్బులను బ్యాంకులో కట్టించుకునే విధంగా బ్యాంక్అధికారులు చొరవచూపాలని ప్రభుత్వంతక్షణమే రెండులక్షలపైన ఉన్నటువంటి రైతులకు రెండులక్షల రూపాయలు మాఫీచేసి మిగతాడబ్బులను బ్యాంకులోకట్టేవిధంగా బ్యాంక్అధికారులు అవగాహన కల్పించాలని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీచేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం రెవిన్యూచట్టంలో మార్పులు




తీసుకొచ్చి ధరణి వ్యవస్థను రద్దుచేసి సన్నా చిన్న కారు రైతుల భూములకుపట్టాలు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టాలనికాస్తు లో ఉన్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని అసైన్మెంట్ భూములకు పట్టాలని ఇవ్వాలని అన్నారు.రైతు సంఘం జిల్లా నాయకులు కసరవేణి కుమార్, పులిరమణారెడ్డి,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లిపట్టణ కార్యదర్శి జిల్లాకమిటీ సభ్యులుచంద్రగిరి శంకర్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

**- బీసీడబ్ల్యూఎఫ్-సిఐటియు**

**-జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**- కార్మికుని పరామర్శించిన ప్రజా సంఘాలు**

**మరిపెడ, సెప్టెంబర్30 (ప్రజా జ్యోతి) :**

మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ అమిన్ సాబ్ అనారోగ్య కారణాలతో ఆపరేషన్ అయిందన్నారు .అతను పనికి పోయే పరిస్థితిలో లేరని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ డబ్ల్యూ ఎఫ్ (సి ఐ టి యు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు జిల్లా సహా కార్యదర్శి దుండి వీరన్న లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బురహాన్ పురం గ్రామంలో ఆయనను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఓదార్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కార్మికునిగా సేవలందించారని, అనుకోకుండా అనారోగ్యంగా చిక్కిపోయిన ఆయనకు ఇటీవల కాలంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో మేజర్ ఆపరేషన్ జరిగిందన్నారు. కడుపులో పేగు కు గడ్డలు కావడంతో గడ్డలు తొలగించే ఆపరేషన్ సక్సెస్




అయినప్పటికీ,దానికి క్యాన్సర్ ఎటాక్ అయిందని తెలిపారు. ఆపరేషన్ ఖర్చులు సుమారు ఐదు లక్షలు ఖర్చు అయినప్పటికీ ఈ వైద్యం ఆరోగ్యశ్రీలో లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి అతనికి వైద్య ఖర్చుల డబ్బులు వచ్చే విధంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, బీసీ డబ్ల్యూ ఎఫ్- (సిఐటియు) మండల నాయకులు జినక సైదులు,బుష్పాక ముత్తయ్య,మాగ్బుల్, సూరబోయిన బిక్షం, మిడతపల్లి ఎల్లయ్య, తప్పెట్ల కిరణ్,బానోతు శంకర్ తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి**

**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని వసంతపూర్, గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయిలో బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకొని ప్రజలు బాధపడుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి మోసపోయారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను పసిగట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగర వెయ్యాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి రైతుబంధు కోఆర్డినేటర్ ఆదిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శ్యామసుందర్ రెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మేకల శ్రీను మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరికిల్ల



ప్రసాద్, గజ్జల రాజు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల ముఖ్య నాయకులు మారేపల్లి మోహన్ మేకల వెంకన్న కరుణ్ బాబు, మారపల్లి ప్రభాకర్ శంకర్ మరియు వసంతపూర్ గ్రామ సీనియర్ నాయకులు ఇటుకల పాపారావు గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి రమేష్ బెజ్జంకి లింగమూర్తి కోటి లింగాచారి నాలికరాజు వైనాల బిక్షపతి మొండయ్య సూర్య నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా రవీందర్ మాలోతు భాస్కర్ బుఖ్య భాస్కర్ తిరుపతి అమిత్ ధన్ సింగ్ కృష్ణ రాజు బ్యాలు నాయక్ సుధాకర్ పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన శ్రీనివాస్.




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ) :**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల తానేదార్ పల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పాఠశాల అభివృద్ధి పనులను సోమవారం జనగాం జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంకా పూర్తికాని పనులను త్వరగా పూర్తిచేసుకుని దసరా పండుగ సెలవుల లోపు అన్ని పనులు పూర్తయ్యేల చూడాలని అలాగే పూర్తయిన పనులకు ఎంబి రికార్డులను తయారు చేసుకొని సంబంధిత అధికారులకు అందజేస్తే డబ్బులు త్వరగా అందుతాయని అన్నారు.అలాగే మండల పరిధిలో నేడు నిర్వహిస్తున్న ఎన్ ఎ ఎస్ నమూనా పరీక్షలను ప్రాథమిక పాఠశాల ఇప్పగూడ మరియు ఉన్నత పాఠశాల ఇప్పగూడెంను నందు పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఘనపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విసర గండ సంపత్ ఇప్పగూడెం ప్రధాన ఉపాధ్యాయులు రఘుజి, మల్లారెడ్డి ఉపాధ్యాయులు అజయ్ కుమార్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ రాజమౌళి.




**హనుమకొండ సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి ప్రతినిధి :**

హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ నందు సోషల్ వెల్ఫేర్ ఏ.ఎస్. డబ్ల్యూ.ఓ.అయినా రాజమౌళి సార్ గారికి వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ జ్ఞానదృష్టతో ప్రభుత్వ కొలువు సాధించి నా వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశాను అన్నారు. నా సర్వీసులో నీతి నిజాయితీతో ఎవరికి అన్యాయం చేయకుండా ఈరోజు లక్షల మంది అభిమానం పొందాను. గత 38 సంవత్సరాల నుండి నా వృత్తిలో ఎంతోమంది అనుభవజ్ఞుల ప్రేమనూ రాగాలు నాకు దొరకడం ఈరోజు సంతోషంగా ఉంది.నాకు అండగా నిలిచిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిడి మాట్లాడుతూ ఈ సంస్థలో ఒక భాగమైన మీరు మీ జ్ఞానాన్ని అనుభవాన్ని మాతో కలిసి పంచుకున్నందుకు ధన్యవాదాలు. అలాగే ఈరోజు మీ పదవీ విరమణతో మీకు మాకు ఉన్న సంబంధం ఇలాగే కొనసాగాలని మీ తక్కిన జీవితం ఆనందంగా సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# మంచినీళ్ల చెరువు ను పరీక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**
రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని మంచినీళ్లచెరువులో కలుస్తున్న కోళ్ల ఫారం వ్యర్థ పదార్థాలను అడ్డుకోవాలని ప్రజల అవస్థలను కలెక్టర్ కు నివేదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సాధారణ మరణాలుగా నిర్ధారించిన ఫారెన్సీ సైన్స్ లాబరేటరీ రిపోర్ట్



**నర్సింహుల పేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**
నర్సింహుల పేట మండలం రామన్న గూడెంలో జూన్ 10 వ తేదీన మిత్రుల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ముగ్గురు యువకులు అస్వస్థతకు గురైన ఘటనలో బోగోజు శ్రవణ్,ఎస్ కె రహీమ్ మృతి చెందటం తో మరణాలపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. పోలీస్ వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్ సైన్స్ లాబా రెటరీ వరంగల్ వారు యువకుల శరీరం లో ఎలాంటి విషపూరిత పదార్థాలు లేవని సాదారణ మరణా లుగా నిర్ధారించాలని స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు

## -సూపర్ సీనియర్లకు సన్మానము



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
నర్సంపేటసీనియర్ సిటీజన్స్,కార్యవర్గం సభ్యులు తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘంల కార్యర్గం సభ్యులు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో నల్లా మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించగా,ముఖ్య అథితులు నర్సంపేట సీఐ, రణమూర్తి, టౌన్ ఎస్సైదిలీప్ పాల్గొన్నారు.తొలుత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.నర్సంపేట డివిజన్లో సీనియర్ సిటీజన్లకు ప్రతి మాసంలో ఉచిత కంటి పరీక్షలు,ఆపరేషన్లు ,వ్యక్తిగత సమస్యల పరిష్కారాలు, వేధింపులకు గురికాకుండా పోలీసు కేసులు,సమన్యాయం లాంటి అనేక సమస్యలు పరిష్కారం జరుపుతువున్నాం అన్నారు.ఈ విషయంలో పోలీస్ శాఖ వారు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.కార్యదర్శి ఎం.వి.రామారావు,నివేదికను ప్రవేశపెట్టారు.సీఐ,రమణమూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్ల సలహాలు చూచనలు అనుభవాలు సమాజానికి వ్యవస్థకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ముందు మీరు మీ ఆస్తులు అనుభవించి మీ అనంతరం మీ సంతకి అందచేయండి అని సహా యిచ్చారు. మీరు ఒంటరై ఇబ్బంది పడకండి నర్సంపేట ప్రజలకు ముఖ్యంగా సీనియర్ సిటీజన్స్ సమస్యలు చట్ట పరిదితో సహకరిస్తామని మీ సంఘ నాయకులు తీసుకొని వచ్చే ప్రతీ అంశానికి అందుబాటులోవుంటాం అన్నారు. గౌరవాధ్యక్షులు,ఎర్ర జగన్ మోహన్ రెడ్డి జన్మదినం కావున వారిని సన్మానించారు.తర్వాత వీరి సమక్షంలో నర్సంపేట డివిజన్ స్థాయిలో సూపర్ సీనియర్స్ కు సన్మానించారు .సన్మాన గ్రహితలు,గోక చంద్రయ్య, నాడెం సారయ్య ,కిసరి నారాయణరెడ్డి ,మాదాసి కట్టయ్య ,బోయిన పెల్లి ఆండాలమ్మ,అమినాభి ఈ కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షకార్యదర్శులుకోడం ఈశ్వరమూర్తి ,గండి లింగయ్య గౌడ్, భద్రయ్య,ఐలుమల్లు సమావేశ అంతరం శ్రీపాన మెహంరావ్ గోదాదేవి అందరికీ 150 మందికి భోజనాలు అందచేశారు కార్యవర్గం శీలం సత్యనారాయణ, విరస్వామి ,రాంరెడ్డి,భూపాల్ రెడ్డి,సుధాకర్,సమ్మా రావ్,సాంబయ్య, సరోజన,సక్కు బాయ్, సత్తయ్య, శ్రీనివాస రెడ్డి,కేదారి,వెంకటేశ్వర్లు, కొమురయ్య,రామస్వామి,పాల్గొని విజయవంతం చేశార.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షు ఎన్నిక

## -రెండోసారి ఏకగ్రీవంగా సొసైటీ అధ్యక్షులుగా గాడిపెల్లి రవీందర్ గౌడ్

## -ఉపాధ్యక్షులు గండి ప్రభాకర్



**నర్సింహులపేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రంలో ఆదివారం గ్రామ గౌడ సంఘం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఎన్నిక జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే అధ్యక్షులు ఎన్నికల్లో రెండవసారి ఏకగ్రీవంగా గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా గాడిపెల్లి రవీందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా గండి ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. తదనంతరం కంఠమహేశ్వర స్వామి వద్ద పాలు పొంగిచ్చి టెంకాయ సమర్పించుకొని అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. కంఠమహేశ్వర స్వామి వద్ద ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంటే అందరూ ఏకదాటిపై ఒకే మాటపై నిలబడే వ్యక్తులని కొనియాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గౌడ్ అన్నల ఓట్లు ఎంత కీలకమో సీఎం రేవంత్ నోటిమాట విన్నామని గౌడలను గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ అన్నలకు ఇప్పటికే సేఫ్టీ మోకులు మంజూరు చేసేందుకు సిద్ధమైందన్నారు. మరికొన్ని రోజుల్లో టూ వీలర్ మోటార్ సైకిళ్ళు మరియు సభ్యత్వాలు 50 సంవత్సరాలు దాటినా గీతా కార్మికులకు పెన్షన్లు రాని వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరారు. ప్రమాదవశాస్తు గౌడ్ అన్నలు తాడి చెట్టు పైనుంచి పడితే కుటుంబానికి ఆర్థిక సాయంగా పది లక్షల రూపాయలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అని కోరారు.

# 30 సెప్టెంబర్ మహబూబాబాద్ విశ్వంభర

## -విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి



**కేసముద్రం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల టి.ఎస్ మోడల్ స్కూల్ నందు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను ఆహ్వానించి పాఠశాలకు ఏలోటు వచ్చిన. నేనున్నాను మీకు అని ప్రసంగించారు ఇట్టి కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ రవి న పదవి చేపట్టిన నవీన్ కుమార్ సార్ శాల్వాతో సన్మానం చేసిరు. అనంతరం పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ లింగాల పిచ్చయ్య మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా నేను మీకు ముందుంటా విద్యార్థుల కొరకు నా ప్రాణాలైనా అర్పిస్తా కానీ మీరు ఉన్నత విద్యను అభ్యసించి మా కలువల పాఠశాలకు పేరు తెస్తారని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గండి శీను బాలకృష్ణారెడ్డి పదకొండు రవి ఉపాధ్యాయులు నరసయ్య సారు లలిత సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే నాయకులు సతీష్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనహృదయ నేత మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదినం సందర్భంగా సతీష్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయాల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఎల్లప్పుడూ హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజల గుండెల్లో కొలువయ్యారని అలాగే మండలంలో గత పది సంవత్సరాలుగా వారు చేసిన అభివృద్ధి మండల ప్రజలు ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ని గుర్తు చేశారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు , జిల్లా



నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,,గ్రామ శాఖ అధ్యక్షులు, యువత నాయకులు, కార్యకర్తలు,. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**- మంత్రి కొండా సురేఖ**

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 30( ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వపరంగా చేనేత కార్మికులను ఆదుకుంటాం మంత్రి కొండ సురేఖ తరతరాల నుండి కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలిచేనేత కార్మికులు ఆకలి అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకుంటున్నారని త్వరలోనే వాటి పరిష్కారానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి కొండ సురేఖ తెలిపారు సోమవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో సీనియర్ జనగామ జిల్లా నాయకులు పద్మశాలి సంఘం రాష్ట్ర నేత రాపోలు రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికుల పరిష్కారం వాటి అభివృద్ధి కోసం మంత్రికి వివరించడం జరిగిందని తెలిపారు కొండ సురేఖ మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటదని త్వరలోనే పెద్దపిట్ట వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె తెలిపారు



ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ కు ప్రత్యేక స్థానం ఉందని చేనేత కార్మికుల అధికంగా ఉన్నందున వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆమె తెలిపారు.

# యూరియా బ్లాక్ దందా పై ఉక్కు పాదం మోపాలి

**-నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ**

**-యూరియా కొరత సృష్టిస్తున్న షాపులపై వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టాలి**

**-అధిక రేట్లకు అమ్ముతున్న షాపుల లైసెన్స్ రద్దు చేయాలి**

**-అడిషనల్ కలెక్టర్ ను కోరిన**

**-బోడ రమేష్ నాయక్**

**-లంబాడి హక్కుల పోరాట సమితిలిజిల్లా అధ్యక్షులు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :**

మహబూబాబాద్ జిల్లాలో సోమవారం రోజు మహబూబాద్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూరియాను బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముతూ రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విషయంపై వినతి పత్రం అందజేసిన అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లా ఈ జిల్లాలో అధికంగా ఎస్సీ ఎస్టీ బిసి వర్గాల వ్యవసాయం చేసుకుంటున్నారు. ప్రస్తుత ఈ సీజన్ లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ సంబంధిత షాపుల యజమానులు



యూరియా కొరత సృష్టిస్తూ బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముకుంటూ, యూరియాతోపాటు తప్పనిసరిగా ఏదో ఒక ఫెస్టిసైడ్స్ కొంటేనే యూరియా ఇస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఆ విధంగా కొనుగోలు చేసిన కూడా ఒక్కొక్క యూరియా బస్తాలపై దాదాపు 50 నుండి 70 రూపాయలు అధికంగా డబ్బులు పసులు చేస్తున్నారు. ఈ సందర్భంలో రైతులు తప్పని పరిస్థితిలో సంబంధిత మందులు కొనుగోలు చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై స్థానిక జిల్లా వ్యవసాయ అధికారులు నామమాత్రంగా షాపులపై తనిఖీలు చేసుకుని తమకు రావాల్సిన చేతి వాటన్ని తీసుకుంటూ షాపు యజమానులకు ప్రోత్సహిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి జిల్లా వ్యవసాయ అధికారులను అప్రమత్తం చేసి అధిక ధరలకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేపట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని వారికున్న లైసెన్స్ లను రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికిగాను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సానుకూలంగా స్పందించారు. లేని పక్షాన రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా వేల మంది రైతులతోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కస్తూర్బా లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం.

**-ఎం.పీ.ఈ.ఓ కూఛన ప్రకాష్**



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండలం కస్తూర్బా పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమమును సోమవారం నిర్వహించి విద్యార్థులకు 3అర్ పై అవగాహన కల్పించి , మానవహారం, ప్రతిజ్ఞ, క్విజ్ పోటీ నిర్వహించి బహుమతులు అందచేయడం జరిగింది. అని ఎంపీఈవో కుచన ప్రకాష్ తెలిపారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**-మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి**



**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని వసంతపూర్, గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయిలో బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకొని ప్రజలు బాధపడుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి మోసపోయారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను పసిగట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగర వెయ్యాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి రైతుబంధు కోఆర్డినేటర్ ఆదిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శ్యామసుందర్ రెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మేకల శ్రీను మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, గజ్జల రాజు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల ముఖ్య నాయకులు మారేపల్లి మోహన్ మేకల వెంకన్న కరుణ్ బాబు, మారపల్లి ప్రభాకర్ శంకర్ మరియు వసంతపూర్ గ్రామ సీనియర్ నాయకులు ఇటుకల పాపారావు గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి రమేష్ బెజ్జంకి లింగమూర్తి కోటి లింగాచారి నాలికరాజు వైనాల బిక్షపతి మొండయ్య సూర్య నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా రవీందర్ మాలోతు భాస్కర్ బుఖ్య భాస్కర్ తిరుపతి అమిత్ ధన్ సింగ్ కృష్ణ రాజు బ్యాలు నాయక్ సుధాకర్ పాల్గొన్నారు.

# మాదిగలను కించపరిస్తే సహించేది లేదు

-వర్ధన్నపేట ఎమ్మెల్యే బహిరంగంగా మాదిగ జాతికి క్షమాపణ చెప్పిలి

-ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

-వర్ధన్నపేట మాదిగ జేఏసీ

- ఒక్కతాటి పైకి వచ్చిన ,కాంగ్రెస్ బీజేపీ, టీడీపీ



**వర్ధన్నపేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

వర్ధన్నపేట మండల కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలు కుల సంఘాల మాదిగ నాయకులు మేధావులు యువత భారీ సంఖ్యలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాదిగలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన ర్యాలీని తీసిన అనంతరం వర్ధన్నపేటలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో మాదిగ కులానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ...ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గంలో కుల చిచ్చు రేపాడని ఇన్నేళ్లు అన్నదమ్ములుగా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు సృష్టించి ఒక కులానికి వత్తాసు పలకడం ప్రజాస్వామ్యబద్ధమైన రాజ్యాంగం పట్ల ఎన్నికైన ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం బాధాకరమని మాదిగలను బ్లాక్ మెయిలర్సు అని నిందించడం సరైనది కాదు అని అన్నారు .ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చేసిన వ్యాఖ్యలు యావత్ దళిత జాతిని అవమానకరంగా ఉన్నాయని ఆయన వెంటనే రాజీనామా చేసి మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని దీనిపైన అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజ్ ఇలాంటి కులపిచ్చోడని వర్ధన్నపేట ప్రజా నియోజవర్గం ఆయనను చూసి సిగ్గుపడుతుందని అన్నారు .నాగరాజును చూసి ఎవరు ఓటు వేయలేదని కేవలం టిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న కోపంతో కాంగ్రెస్ పార్టీని చూసి ఓట్లు వేయడం జరిగిందని మాదిగల ఓట్లతో గెలిచిన నాగరాజు మాదిగల ఓట్లు వెయ్యలేదు అని చెప్పడం హాస్యపదామని మాదిగల జోలికి వస్తే పాతాళ లోకంలోకి తొక్కేస్తామని మాదిగలను నీచంగా మాట్లాడడం సమన్యం కాదని మాదిగ జాతిలో ఉన్న ప్రతి ఒక్క మహిళ నాయకులు దీన్ని ఖండిస్తున్నామని అన్నారు . గత 30 సంవత్సరాలుగా తన జాతి కోసం పోరాడిన మాదిగ జాతి ముద్దుబిడ్డ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని అపోహస్యం చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడితే బాగుండదు అని మాజీ సర్పంచులు హెచ్చరిస్తూ దేశంలోనే అత్యున్నత 10 అయినటువంటి ఐపీఎస్ పదవి చేసి బడుగు బలహీన వర్గాల విద్యాభ్యాసం కోసం పోరాడిన నాయకుడు గురుకులాల రూపురేఖలను మార్చిన ఐపీఎస్ ఆఫీసర్ గా పేరున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని చిన్నచూపుతో మాట్లాడడం బాధాకరమని మాదిగల పట్ల ఎమ్మెల్యే కి ఉన్న అక్కాసును నేటి ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో మాదిగల జోలికి గాని మాదిగల నాయకుల జోలికి గాని వస్తే నీ ఉనికి ప్రశ్నార్ధకంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్ , తూల్ల కుమారస్వామి , బిజెపి నాయకులు కొండేటి సత్యం, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చాడ మరియా, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేడల శివప్రసాద్, ఆర్ఎస్పి పార్టీ మండల కార్యదర్శి వలందాస్ కుమార్, మల్లెపాక చంద్రమౌళి, మండల ప్రజా పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ జే.రాములు, జేఏసీ నాయకులు జన్ను రాజు, కంజర్ల రవికుమార్, కంజర్ల మహేష్ అంబేద్కర్ యువజన జిల్లా అధ్యక్షులు, మునిగాల రాములు, చిన్నపల్లీ శంకర్, మరిపట్ల సురేష్, బొట్ల భాస్కర్, బర్ల సహదేవ్, దుబ్బ యాకయ్య,అన్నిపార్టీల నాయకులు యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు...

# భవన నిర్మాణ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

- బీసీడబ్ల్యూఎఫ్-సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

- కార్మికుని పరామర్శించిన ప్రజా సంఘాలు




**మరిపెడ, సెప్టెంబర్30 (ప్రజా జ్యోతి) :**

మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ అమిన్ సాబ్ అనారోగ్య కారణాలతో ఆపరేషన్ అయిందన్నారు .అతను పనికి పోయే పరిస్థితిలో లేరని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ డబ్ల్యూ ఎఫ్ (సి ఐ టి యు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు జిల్లా సహా కార్యదర్శి దుండి వీరన్న లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బురహాన్ పురం గ్రామంలో ఆయనను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఓదార్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కార్మికునిగా సేవలందించారని, అనుకోకుండా అనారోగ్యంగా చిక్కిపోయిన ఆయనకు ఇటీవల కాలంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో మేజర్ ఆపరేషన్ జరిగిందన్నారు. కడుపులో పేగు కు గడ్డలు కావడంతో గడ్డలు తొలగించే ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ,దానికి క్యాన్సర్ ఎటాక్ అయిందని తెలిపారు. ఆపరేషన్ ఖర్చులు సుమారు ఐదు లక్షలు ఖర్చు అయినప్పటికీ ఈ వైద్యం ఆరోగ్యశ్రీలో లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి అతనికి వైద్య ఖర్చుల డబ్బులు వచ్చే విధంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, బీసీ డబ్ల్యూ ఎఫ్- (సిఐటియు) మండల నాయకులు జినక సైదులు,బుష్పాక ముత్తయ్య,మాగ్బుల్, సూరబోయిన బిక్షం, మిడతపల్లి ఎల్లయ్య, తప్పెట్ల కిరణ్,బానోతు శంకర్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, సతీసమేతంగా తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలం లోని శ్రీమల్లికార్జున స్వామి సహిత భ్రమరాంబికా దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, సతీష్ కుమార్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు సతీష్ కుమార్ కు, ఆయన సతీమణి డాక్టర్ వొడితల షమితకు ఆశీర్వచనం అందజేశారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లికార్జున స్వామిని ప్రార్థించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులు విద్యతో పటు క్రీడల్లో పాల్గొనలి

-జోనల్ స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ లు ప్రధానం



**వర్ధన్నపేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ):**

వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్ర్యాల ఆవరణలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడానికి అండర్ 14,17 సం ,, కేటగిరి వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో భాగంగా సోమవారం బాలురులకు క్రీడా పోటీలు జరిగినవి. ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ లు ప్రధానం చేయడానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు హాజరై షీల్డు బహూకరించినాడు వారు మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడల వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయని మానసికంగా స్థిరత్వం ఏర్పడుతుందని క్రీడా స్ఫూర్తి తో జీవితంలో మంచి స్థానంలో ఉండొచ్చని మీరంతా విద్య నేర్చుకుంటూ క్రీడలలో పాల్గొని జాతీయస్థాయిలో రాణించాలని దానికి మా యొక్క సహకారం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాస్థాయికి ఎంపికైనటువంటి విద్యార్థులకు ఆ క్రీడల కు సంబంధించిన పూర్తి కిట్టులు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎంపీడీవో వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి జే రఘువీర్, కోశాధికారి ఎం వెంకటేశం ,కట్రాల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన వారు,స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు...

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

- మేయర్ గుండు సుధారాణి
- కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి
-వింగ్ అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్ హల్ లోసద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి మేయర్పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించడంపై, అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలలో క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి మేయర్ అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియావ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న , ఉర్సు గుట్ట రంగలీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, ఖిలా వరంగల్, రంగశాయిపేట బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు, తదితర చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీ లోగా పూర్తి కావాలని ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎలాంటి లోటుపాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతోఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్చార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, శానిటేషన్ ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ శనిగపురం ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి) :**
తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనిగపురం నందు ఎన్.ఎం.ఎం.ఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు విద్యాపరమైన అంశాలపై దృష్టి కేంద్రీకరించి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉండే విధంగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు మా సొసైటీ సేవలను వినియోగించుకొని పాఠశాల స్థాయిని దాటి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులై సమాజాభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు, ఉపాధ్యాయుడు బొక్క వెంకట రెడ్డి , పిఎస్ హెచ్ఎం మంజుల ఉపాధ్యాయులు చాగంటి ప్రభాకర్ , బి .వెంకన్న, జి. వెంకన్న ,సువర్ణ , బాలు, సునీత , విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జమాతే ఈ-ఇస్లామీ హింద్ సేవలు హర్షణీయం

**డోర్నకల్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :**
జమాతే ఈ-ఇస్లామీ హింద్ సేవలు హర్షించదగ్గ విషయమని పట్టణ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు.జమాతే ఈ-ఇస్లామీ హింద్- డోర్నకల్ లో అబ్దుల్ వాజిద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా, జేఐహెచ్ జనాబ్ అబ్దుల్ సత్తార్ సాబ్, ఖమ్మం జిల్లా జేఐహెచ్ అబ్దుల్ ముజీబ్ సాబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే తోటి మానవులను కరుణిస్తాడో.. వారిని అల్లా కరుణిస్తాడని అన్నారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యం అయినా గొప్పదేనని అన్నారు. జమాతే ఈ-ఇస్లామీ హింద్ సేవలు ఎప్పటిలాగానే కొనసాగించాలని.. తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.జమాతే ఇస్లామీ హింద్ (JIH) మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు ఇతర దురాచారాలకు వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయి ప్రచారాన్ని నిర్వహించాలని ప్రణాళిక వేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మైనర్లతో సహా దాదాపు 98 లక్షల మంది డ్రగ్స్‌కు బానిసలయ్యారని ఆ సంస్థ ప్రతినిధి అబ్దుల్ సత్తార్ తెలిపారు. విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టడంతోపాటు అవగాహనా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోడోర్నకల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ వాజిద్ సాబ్, డోర్నకల్ ఇన్చార్జి ఎండి అస్లాం ఖాన్ ,మొహమ్మద్ అజం.మొహమ్మద్ అలిముద్దీన్. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## కల్లుగీత గౌడ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

- మరణించిన సంఘ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేటలో కల్లుగీత కార్మికులు ఆదివారం గౌడ కుల కల్లుగీత కార్మిక సంఘాన్ని ఎన్నుకున్నారు. సంఘం బాధ్యులుగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, విలాసాగరం భాస్కర్ గౌడ్, పాలకుర్తి సుమన్ గౌడ్, విలసాగరం సుధాకర్ గౌడ్, మరియు 1డిపో సొసైటీ ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్(పిఎస్), డైరెక్టర్ గా విలసాగరం సతీష్ లను కులసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం తాళ్లకు మిద్దెలు కూడా వేసుకోవడం జరిగింది. అలాగే కుల సంఘంలో సభ్యులుగా ఉన్న పాలకుర్తి సుశీల, రంగు కనకమ్మ మరణించడంతో సహాయనిధి కింద ఇరువురికి చెరో 15 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి దేవస్థానంలోలడ్డు వివాదంపైవిహెచ్పి ఆధ్వర్యంలోనిరసన



**టేకుమట్లసెప్టెంబర్ 30 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు కదంరాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి లడ్డు తయారులో జరిగిన వివాదం పైసిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించిదోషులను కఠినంగాశిక్షించాలని వారుఅన్నారు.అలాగే తితిదేలో అన్యమత ఉద్యోగులను తొలగించి అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని ధార్మిక పరిషత్ ఏర్పాటు దేవాలయాల నిర్వహణ భక్తులకు అప్పజెప్పాలని హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం తొలగించాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరిస్వామి, వొల్లాల శ్రీను,వరదాచారి, పెండ్యాల రాయమల్లు సాంబమూర్తి, మైపాల్ రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**
గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 2 కేజీల 45 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గోరి కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లెబోయిన రాకేష్, వైనాల తిరుపతి, పరకాల కు చెందిన జన్ను సాయి కృష్ణ, రౌతు అవినాష్ కుమార్, అల్లే రాకేష్, సూర్య నాయక్ తండాకు చెందిన జరుపుల సురేష్, వీరు మండలంలోని పత్తిపాక గ్రామ శివారులోని పెద్ద గుట్ట వద్ద గంజాయిని పంచుకుంటున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది,క్లూస్ టీం తో వారిని పట్టుకుని గంజాయిని పరిశీలించిన అనంతరం పంచనామ జరిపి గంజాయిని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కొండచిలువను కాపాడిన ఫారెస్ట్ అధికారులు



**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :**

మండలానికి చెందిన గడ్డం సంజీవ్ అనే రైతు తన బావి వద్ద పత్తి చేనుకు పురుగుల మందు పిచికారి చేస్తున్న క్రమంలో బావి వద్దకు వెళ్లి చూడగా అందులో కొండచిలువ పడి ఉండడాన్ని గమనించిన రైతు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు సునీల్ కి సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాడు, దీంతో ఫారెస్ట్ అధికారులు బీట్ ఆఫీసర్ రతన్ లాల్ మరియు జూపార్క్ సిబ్బంది వచ్చి బావిలో ఉన్న కొండచిలువను సురక్షితంగా పైకి తీసి అడవిలో వదిలి పెట్టారని తెలిపారు.

## డి ఎస్ సి 2024 అభ్యర్థులకు సూచన

**గంగారం సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి) :**

గంగారం మండలం మహబూబాబాద్ జిల్లాలోని 2024 డి ఎస్ సి( డిస్టిక్ సెలక్షన్ కమిటీ ) ఉపాధ్యాయుల రిక్రూమెంట్ ద్వారా వివిధ కేటగిరీలకు సంబంధించి 381 పోస్టులకు గాను నియామకము చేయవలసి ఉన్నది ఈ జిల్లాకు సంబంధించిన డి ఎస్ ఈ అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా ది 01-10-2024 మంగళవారం రోజున ఉదయము10.00 గంటలకు మహబూబాబాద్ లోని స్థానిక ఫాతిమా హైస్కూల్లో 1:3 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయబడుచున్నది. 1:3 నిష్పత్తి ప్రకారం వివిధ కేటగిరి సబ్జెక్టులలో స్కూల్ అసిస్టెంట్ ఎస్ జి టి ఎల్ పి. హిందీ ఐ పి తెలుగు మరియు పీఈటీలు మొదలగు వారికి డిఎస్ఈ హెచ్ వై డి వారిచే, అభ్యర్థులకు వ్యక్తిగతంగా తమ తమ సెల్ ఫోన్ కు మెసేజ్ లు కానీ. మెయిల్స్ కానీ పంపబడుతాయి.ఈ మెసేజ్ గాని, మెయిల్ గాని వచ్చినవారు మాత్రమే సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించు కొనుటకు ఉదయము 10:00 నుండి సాయంత్రము 5 గంటల వరకు స్థానిక ఫాతిమా స్కూలు యందు కౌంటర్లు సిద్ధము చేయబడినవి,ఇట్టి సమాచారమును ఫోను ద్వారా మెసేజ్ రూపంలో స్వీకరించబడిన అభ్యర్థులకు మాత్రమే వెరిఫికేషన్ చేయబడును ఒకవేళ ఐదు గంటల వరకు వెరిఫికేషన్ కాకుండా మిగిలిన వారు మరుసటి రోజు వెరిఫికేషన్ చేయబడును ఈ ప్రక్రియ అక్టోబర్ ఒకటవ తారీఖు నుండి ఐదవ తారీఖు వరకు నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్ తెలిపారు. మరియు అభ్యర్థులకు ముఖ్యంగా సూచించినదేమనగా ఇట్టి వెరిఫికేషన్కు వచ్చు అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లను అన్నింటిని తీసుకు రాగలరు, వీటితోపాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు ఏదైనా ఒక గజిటెడ్ ఆఫీసర్ గావించబడినవి వెరిఫికేషన్ కౌంటర్లలో అందజేయవలసి ఉండును, కావున అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందకుండా పూర్తి వివరాలతో పైన తెలిపిన ప్రకారముగా కౌంటర్లలో అందజేసినచో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తొందరగా, సవ్యంగా వెరిఫికేషన్ పూర్తి చేయుటకు గాను అభ్యర్థులందరూ సూచనలను పాటిస్తూ సహకరించగలరని కోరడమైనది ఇట్టి సమాచారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మహబూబాబాద్.

# పిల్లలకు సరైన పోషక ఆహారాలు అందించాలి






**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటీ,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లోని ముదిరాజ్ భవనంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాలు సోమవారం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదన కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొని పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం చేయించడమైనది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు నెల రోజుల పాటు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమవతి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లులు పిల్లలందరికీ సరైన పోషకాహారం అందించాలని, వారికి మంచి ఎదుగుదలను అందించాలని, మూడు సంవత్సరాల పిల్లలని అంగన్వాడి సెంటర్లకి ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోసం పంపించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లని ఆధునికరించుతున్న క్రమంలో ప్రజలు అందులో భాగస్వాములై వాటికి తోడ్పాటును అందిస్తూ ప్రభుత్వ పథకాలను అందుకోవాలని కోరారు. పిల్లలకి శారీరక మానసిక ఎదుగుదల ఎంతో ముఖ్యమని అవి అంగన్వాడీలో కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు శిక్షణ తీసుకొని ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులందరూ కూడా అంగన్వాడీ సెంటర్లకి తమ పిల్లల్ని పంపించాల్సిందిగా కోరారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఇప్పటివరకు 39,816 వేల కార్యక్రమాలను, నాలుగు లక్షల 80 వేల మందితో 919 అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు భైరబోయిన ఉమా దామోదర్, గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి, పల్లం పద్మ రవి ఐసిడిఎస్ ప్రాజెక్టు వరంగల్ సిడిపిఓ పి విద్య, వర్ధన్నపేట సిడిపిఓ యం దేబోరా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసిడిపిఓ హేమలత, ఖిలా వరంగల్ సెక్టార్ సూపర్వైజర్ బి కళ్యాణి, జిల్లా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు లబ్ధిదారులు బాలింతలు, ఆరు నెలలు నిండిన పిల్లలు, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుజ్జు వెంకటస్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం




**-సన్మానం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**

**జనగామ జిల్లా సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ):-**

సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ నందు అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సు నందు ల్యాబ్ అటెండెంట్ గా గత 32 సంవత్సరాల నుండి కళాశాలలో పనిచేస్తున్న గుజ్జు వెంకటస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి, కళాశాల అధ్యాపక బృందం మరియు భోధనేతర సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ ఇదే కళాశాలలో చదివి, ఇదే కళాశాలలో పనిచేసి రిటైర్డ్ కావడం చాలా సంతోషకరమైన విషయం అని అలాంటి అవకాశం ఎవరికీ రాదని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి బాగోగులను చూసిన వెంకటస్వామి రిటైర్డ్ కావడం బాధాకరమైన విషయం అని మరియు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమయనుకూలంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది సాధారణ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యపాకేతర బృందం మరియు జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**-గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..**

**గార్ల, సెప్టెంబరు 30(ప్రజా జ్యోతి) :**

గార్ల మండలంలోని పోచారం గ్రామానికి చెందిన అల్లం ప్రవీణ్ ఇటీవలే పిడుగు పాటు కు గురై మృతి చెందిన వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు పూమ్య తండా గ్రామానికి చెందిన నితిన్ ఇటీవలే విద్యుత్ ఘాతం తో మృతి చెందిన వారి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాషా,ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా బాబూలాల్ ,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అందనాల రాజీవ్ నాయుడు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీను, యూత్ మండల నాయకులు పారా శ్రీశైలం, పసుపులేటి వెంకటేష్ , కోటేష్, బోడ శ్రీకాంత్,భయ్యా సురేష్,వెంకటేష్ గార్ల ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు షబీర్ ఖాన్, అఫ్జల్ బేక్, రహీం, బాబా మార్వుల్స్ , విజయ్, నరేష్ పోచారం గ్రామస్తులు పూమ్య తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడా రాజేంద్ర ఇది పద్ధతి కాదు..

- విమర్శలను హుందాగా స్వీకరించాలి.. భౌతిక దాడులు కరెక్ట్ కాదు
- స్థాయి మరిచి కేటీఆర్ పై విమర్శలా
- 8 నెలలలో మీరు చేసిన ఆరాచకాలు అంతా ఇంతా కాదు
- సమయం ఇద్దాం అనుకున్నాం కానీ మీరే రెచ్చగొడుతున్నారు
- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ, సెప్టెంబర్30(ప్రజా జ్యోతి):**
మిత్రుడా రాజేంద్ర ఇది పద్ధతి కాదు రాజకీయంగా విమర్శలు వస్తే హుందాగా స్వీకరించాలి కానీ ప్రతిపక్షాలపై అనుచరులతో దాడి చేయించడం పద్ధతి కాదు అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాజేందర్ రెడ్డి స్థాయి మరిచి కేటీఆర్ పై విమర్శలు చేయడం తగదు అన్నారు. ఎప్పుడూ లేనివిధంగా నగరానికి అధిక వర్షపాతంతో వరదలు వస్తే వరదలు సాయం అందించి నగరాన్ని ఆదుకున్న చరిత్ర కేటీఆర్ ది అన్నారు. తను పార్టీ ఆదేశం మేరకు చెన్నైలో బీసీలకు అమలు చేస్తున్న పథకాల తీరు, అందిస్తున్న సంక్షేమ పథకాల విషయం తెలుసుకునేందుకు బీసీ వర్గాల కోసం చెన్నై వెళ్తే దానిని కూడా వ్యంగ్యంగా మాట్లాడుతూ నిక్ నేమ్ లు పెడుతున్నారు అది తన సంస్కారానికి వదిలేస్తున్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాజేందర్ రెడ్డి ఆయన అనుచరులు చేస్తున్న అరాచకాలు అంతా ఇంత కాదు అవన్నీ కూడా బయట పెట్టే సమయం వస్తుంది అన్నారు. కొత్త ప్రభుత్వం, కొత్త ఎమ్మెల్యే కొంత సమయం ఇద్దామని అనుకున్నాం కానీ తన పైన తన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పైన విమర్శలు చేస్తూ తనే సవాల్ చేస్తూ నయీమ్ నగర్ బిడ్జి పైకి రావాలి అంటూ గాజులు, చీర, పువ్వులు పట్టుకొని కార్యకర్తలతో హంగామా చేసి తానే హింసను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు నగర ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నయీమ్ నగర్ బ్రిడ్జి పైకి వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు తాను వెళితే కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పోద్భలంతో అక్కడికి వచ్చి తమ కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. తమ పైన దాడి జరిగితే తమని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పుతూ మళ్లీ తీసుకొచ్చి పార్టీ కార్యాలయం ముందు దించారని అన్నారు.ఏ పార్టీ అధికారంలో ఉన్న పోలీసులు న్యాయం వైపు ఉండాల్సింది పోయి అధికార పార్టీ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, సీనియర్ నాయకులు పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజావాణి..

-ప్రజావాణి కార్యక్రమంలో 158 దరఖాస్తులు.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేయగా హనుమకొండ జిల్లా ఆదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో 158 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వై.వి.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, సిపిఓ సత్య నారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి





-హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :**
హనుమకొండ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)వై. వి. గణేష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, ఎక్సైజ్, నార్కోటిక్స్, రైల్వే, జీఆర్పీ , తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గత నెల రోజులుగా మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకున్న చర్యలు, తీసుకోబోతున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు.అనంతరం డిఆర్ఓ వై.వి. గణేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు వాటి మూలాలను తెలుసుకొని పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశమై మత్తు పదార్థాలు నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి ఎస్. కె. సలీమా, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డిఐఈవో గోపాల్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ రవి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్ మెన్డ్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలి...



**ఆత్మకూరు, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :**
హైదరాబాదులో లేబర్ కమిషనర్ కేంద్ర కార్యాలయంలో టి జి యు ఈ ఈ యు సి ఐ టి యు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిగింది. ఇందులో విద్యుత్ శాఖ టి జి ఎల్ పి డి సి ఎల్ లో పని చేస్తున్న1607 మంది అన్ మెన్డ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ మెన్డ్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ నాయకత్వం, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్, కార్మికులు అరుణ్ కుమార్, రాజు, వెంకటేష్, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**గూడూరు సెప్టెంబరు 30(ప్రజాజ్యోతి) :**
గూడూరు మండలం చంద్రుగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేసినటు వంటి వారు అనివార్య కారణాల వల్ల మృతి చెందగా వారి వారి కుటుంబానికి చెందిన వారిని పరామర్శించి అన్ని వేళల అండ దండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అధైర్య పడవద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ భరోశ నిచ్చారు అలాగే వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నిత్యావసర సరకులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి వెంకన్న జిల్లా నాయకులు పలు గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తది తరులు పాల్గొన్నారు .....



## డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కానిపర్తి గ్రామంలో మెడికల్ క్యాంపు.




**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ లతా దేవి ఆదేశాల మేరకు ప్రస్తుత సీజనల్ వ్యాధుల్లో ను దృష్టిలో ఉంచుకొని కమలాపూర్ పిహెచ్ఎస్ పరిధిలోని కానిపర్తి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కానీపర్తి పల్లె దావకాన డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గున్యా ,మలేరియా, దోమ కాటు ,వలన వచ్చే రోగాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటికి తగ్గట్టుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే డ్రైడే కార్యక్రమం, నిర్వహిస్తూ ఆయిల్ బాల్స్, టేమో పాస్ స్ప్రే, ఫాగింగ్, చేస్తూ వర్షం నీరు నిలవకుండా, ఆంటీ లార్వా దోమల, నివారణకై తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. 74 మంది ప్రజలకు పరీక్షించి రోగ నిర్ధారణ అయిన తర్వాత వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేసామని , అందులో 12 మందికి జ్వరము ఉన్నట్లు గుర్తించి వారికి బ్లడ్ టెస్టులు నిర్వహించగా నెగిటివ్ వచ్చిందని అది నార్మల్ ఫీవర్ గా గుర్తించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ,రాము ,ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు రజిత, కావ్య,రాణి, సంధ్య, కోమల, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల సర్వే



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొడకండ్ల మండల కేంద్రంలోని 100 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూములను సోమవారం జిల్లా అధికారుల బృందం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ రాజు ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించింది. రాష్ట్ర రాజధానిలో హైడ్రా ఆధ్వర్యంలో ఆక్రమిత ప్రాంతాలలోని కూల్చివేతలు కొనసాగుతుండగా మండల కేంద్రంలో 100 సర్వేలో సోమవారం సర్వే నిర్వహించడం పట్ల ఇప్పటికే ఇండ్లు నిర్మించుకున్న వారు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్వేయర్ సర్వేయర్లు రామారావు, చిల్పూరు మండల సర్వేయర్ నరేష్, పాలకుర్తి సర్వేయర్ విజయకుమార్, బి సతీష్ ఎఆర్ఐ ఘన్ పూర్, ఘనపూర్ డిటి ఎలక్షన్ జి. సదానందం, కొడకండ్ల ఆర్ ఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం






**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయినట్టు నిర్వాహకులు తెలియజేయడం జరిగింది . ఈ ఉచిత వైద్య శిబిరానికి దాదాపుగా 900 పైచిలుకు మంది హాజరై వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగిందని. ఏకశిలా హాస్పిటల్స్, మాక్స్ కేర్ హాస్పిటల్, భద్రకాళి డెంటల్ హాస్పిటల్, ప్రముఖ వైద్యులు మరియు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని. స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజాన్,ఆర్థోపెడిక్ డాక్టర్ రణధీర్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అశోక్ కుమార్, డెంటల్ డాక్టర్స్ జన్ను మార్టిన్ ,పొన్నం శ్రీనివాస్ పుల్ల కల్పిత లు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబరాబాద్ 2 డిప్యూటీ కమిషనర్ అడిషనల్ ఎస్పి పుల్ల శోభన్ కుమార్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు, స్థానిక ఎంపీడీవో బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ ,డాక్టర్ పుల్లా శ్రీనివాస్ లాంటి ప్రముఖులు విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలు బిపి, షుగర్, ఎముకలు , గుండె టు డి ఎకో, లాంటి వైద్య పరీక్షలు చేసుకొని వాటికి సంబంధించిన మందులు తీసుకోవడం జరిగిందని. ఈ క్యాంపు తమకు ఎంతగానో ఉపయోగపడిందని క్యాంపు వినియోగించుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని నిర్వాహకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుల్ల కొమురయ్య ,పుల్ల రామస్వామి, పుల్ల శ్రీనివాస్, పుల్లా శంకర్, పుల్ల శోభన్ బాబు ,పుల్ల వినోద్ కుమార్,పుల్ల రాజు ,పుల్ల ఐలయ్య,పుల్ల పున్నం చందర్ ,పుల్ల కుమార్ ,పుల్ల నవీన్, పుల్ల శాంతికుమార్ ,పుల్ల రాజేష్,పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏకశిలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**హన్మకొండ, సెప్టెంబర్30(ప్రజా జ్యోతి):**
హన్మకొండ జిల్లా హాసన్ పర్తి మండలం పెంబర్తి లోని ఏకశిలా హై స్కూల్ లొ ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు,బంతి, చామంతి, గునుగు, గోరంట తో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కె. సుజాత , అనురాగ్ హెల్పింగ్ హాండ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కె. అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ పండుగలు మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవి అని కావున మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందు తరం కూడా తెలియాలంటే పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలిపారు. బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక మరియు బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షీ టీమ్స్ కమిషనరేట్ కే. సుజాత మాట్లాడుతూ ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులపాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు. అనురాగ్ హెల్పింగ్ అండ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కే. అనిత రెడ్డి తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటున్నారు. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒకచోట చేరి ఆడి పాడి సంతోషంగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ ఒకటే అని చెప్పడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్స్ జి. సువిజా రెడ్డి , ఎం జితేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కే. స్వర్ణ రాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూఅక్రమ దారుల నిర్మూలనకు హైడ్రా శాఖను మండల గ్రామలలో నిర్వహించాలి

**-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్**

**పాలకుర్తి సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి ) :**

భూ అక్రమ దారుల నిర్మాణాలను కూల్చి వేసేందుకు ఉపయోగిస్తున్న హైడ్రా వ్యవస్థను మండల గ్రామస్థాయిలో నిర్వ హించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షత సోమవారం నిర్వహించిన సమావేశంలో రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల కు నష్టం జరగకుండా భూ కబ్జాలు చేసిన అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చివేయడం సరైన చర్యలని,.నిరుపేదల నిర్మాణాలను తొందరపడి కూల్చివేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేదలను గుర్తించి ప్రత్యామ్నయం చూపించాలని, తర్వాతనే తొలగించాలని అన్నారు. పెట్టుబడిదారులు, పెత్తందారులు, రాజకీయ భూకబ్జాదారులు ప్రభుత్వ భూముల్ని, చెరువుల్ని కుంటలని ఆక్రమించి కోట్ల సంపాదించి చెరువులు ఆక్రమించి వెంచర్లు చేసి, అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా ఫ్లాట్లు విక్రయించి పేదలకు అన్యాయం చేశారని తెలిపారు. అటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో వందలాది చెరువులు, సహజ వనరులు అన్యాక్రాంతానికి దోపిడీకి గురయ్యాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల అండదండలతో ఆక్రమణలు కొనసాగాయని, అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకు మరింత దోపిడీ చేసేందుకు ప్రభుత్వాలు మారినప్పుడల్లా పార్టీలు మారుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలోనూ చెరువులు, కుంటలు



ప్రభుత్వ భూములు కబ్జాకబ్జాకు గురయ్యాయని, వాటిని రక్షించేందుకు సమగ్ర సర్వేలు చేసి ఆక్రమణలను కూల్చివేయాలని, తద్వారా కబ్జాలను అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఆయన అన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడి చేయొద్దని, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆస్తులను, సహజ వనరులను రక్షించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి ప్రత్యక్ష పోరాటాలకు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి సారయ్య, గాయాల బాబులు లిబరేషన్ పార్టీలో చేరారు. వారికి కండువాగప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, పోలాస సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**హన్మకొండ, సెప్టెంబర్30(ప్రజా జ్యోతి):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపిన మహా నాయకుడు సతీష్ కుమార్ అని కొనియాడారు.ప్రజల హృదయంలో నిలిచిపోయిన అభివృద్ధి ప్రదాత ప్రజా క్షేమమే తన క్షేమంగా భావించె నాయకుడుఎవరికి ఆపద వచ్చిన నేనున్నా అనే భరోసానిచ్చే నాయకుడు సతీష్ కుమార్ అన్నారు.అలాంటి నేత జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్



గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి, కొమురయ్య, సాంబమూర్తి గౌడ్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, శివాజీ, రాజ్ కుమార్, యూత్ నాయకులు స్వామి రావు, కార్తీక్, సాంబరాజు, మహిళ నాయకులు మేరీ, కృష్ణవేణి, రజిత, అనూష, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల స్థలం కబ్జా... దానం ఇచ్చిన వ్యక్తికే తిరిగి నాలుగు గుంటల స్థలం నమోదు

**-రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులు**

**-29 గుంటలకు 23 గుంటలే రికార్డుల్లో... మిగిలినది అక్రమంగా అమ్ముకున్నారు.**

**-సమాచార హక్కు చట్టంతో ఆధారాలు సేకరించి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**



**కేసముద్రం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

కేసముద్రం విలేజిలోనిపశువైద్యశాలకు కేటాయించిన భూమి కబ్జాకు గురైనట్లు ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి అన్నారు. పశువైద్యశాల కబ్జాకు గురైన విషయాన్ని రెవెన్యూ రికార్డులతో సహా సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రంలో మర్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ పశువైద్యశాలకు 50 ఏళ్ల క్రితం సర్వే నెంబరు 305లోని 29 గుంటల భూమిని గ్రామానికి చెందిన ఈరసాని రాంమోహన్రెడ్డి దానం చేశారని తెలిపారు. ఇట్టి స్థలం కేసముద్రం-వరంగల్ రహదారి వెంట ఉండడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రోడ్డువైపున 6 గంటల స్థలాన్ని వదిలి 23 గుంటల్లో పశువైద్యశాలను నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ సర్వే నెంబరులో రోడ్డు కోసం వదిలిన ఖాళీ స్థలాన్ని 2014లో స్థలం దానం ఇచ్చిన ఈరసాని రాంమోహన్ రెడ్డి పేరిట సర్వే నెంబరు 305/1తో 4 గంటలను తిరిగి రెవెన్యూ రికార్డుల్లో అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా నమోదు చేసినట్లు ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఈ సర్వే నెంబరు వివరాలను సేకరించగా ఈ విషయం బట్టబయలు అయిందని ఆయన తెలిపారు. ఇదే సర్వే నెంబరులో 305/2తో మరో 3 గుంటలను 'ఆబాది' కింద నమోదు చేసినట్లు తెలిపారు. పశువైద్యశాలకు కేటాయించిన భూమిలోంచి అక్రమంగా 7 గుంటలను రెవెన్యూ రికార్డులను మార్చడంతో సదరు ఈరసాని రాంమోహన్ రెడ్డి ఆయన కుమారుడు ఈరసాని వెంకటేశ్వర్లు కలిసి ఇతరులకు అక్రమంగా డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ ద్వారా ప్లాట్లుగా విక్రయించినట్లు ఆరోపించారు. 305/1 సర్వే నెంబరులో 4 గుంటలు వ్యవసాయ భూమిగా నమోదైనప్పటికీ నాలా కన్వర్షన్ లేకుండా కేవలం డోర్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు.

# టిజి ఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ పూల పండుగ బతుకమ్మ పండుగ బుధవారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయినీలు విద్యార్థిని లు పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలతో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ అన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పండుగను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మీ సేవలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకం..

**-పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను సన్మానించిన సిపి.**

**-వరంగల్ సి పి అంబర్ కిషోర్ ఝా.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :**

ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించహిన మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తి దాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు.వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సొమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పదవీవిరమణ పొందుతున్న ఎస్.ఐలు సయ్యద్ యూసుఫ్, కుమారస్వామిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడమే కాకుండా క్లిష్ట సమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతి యుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ సురేంద్ర,ఆర్.ఐలు ఆర్.ఎస్.ఐలు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల హేయమైన చర్య

- మహిళలను కించపరిస్తే ఊరుకునేది లేదు
- భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మహిళలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తల వైఖరి జుగుప్సాకరంగా వుంటున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఎస్టీ మహిళ అయిన సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మి లపై బిఆర్ఎస్ సోషల్ మీడియా అవమానకరమైన పోస్టులను మరువక ముందే తనను, బిజెపి ఎంపి రఘునందన్ రావును కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ వ్యవహారంతో ముడిపెట్టి, బంధాన్ని అంటగట్టి బిఆర్ఎస్ హేయమైన చర్యలకు పాల్పడ్డారని మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అభ్యంతరకర రీతిలో పోస్టులు చేస్తూ తన ప్రతిష్టను దిగజార్చేలా ట్రోలింగ్స్ చేయడాన్ని నిరసిస్తూ మంత్రి సురేఖ మీడియా ముఖంగా కంటతడి పెట్టారు. సోమవారం గాంధీభవన్ లో ప్రెస్ మీట్ లో మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడారు. తనపై బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అభ్యంతరకర రీతిలో పోస్టులు పెట్టడం పట్ల మంత్రి సురేఖ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణతో పాటు పక్క రాష్ట్రానికి వెళ్ళినా అన్ని పార్టీల వాళ్లు తనను అక్కా అని, తన భర్త కొండా మురళిని బావ ఎంతో గౌరవంగా పిలుస్తారని అన్నారు. ఓడిపోయామన్న అసహనంతో, నిరాశావాదంతో కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావు వెనుకుండి సోషల్ మీడియాను పావుగా వాడుకుంటూ ఈ తతంగాన్ని నడిపిస్తున్నారని మంత్రి సురేఖ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెడుతూ, ట్రోలింగ్స్ చేస్తూ బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం రాక్షసానందం పొందుతున్నదని మంత్రి సురేఖ దుఃఖితులయ్యారు. మన శరీరాన్ని వస్త్రంతో కప్పుకుని నాగరికులుగా ఎదగానికి, గౌరవప్రదంగా బ్రతకడానికి కారణమైన చేనేతలను అవమానించే విధంగా బిఆర్ఎస్ పార్టీ ప్రవర్తించిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. చేనేతలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేకపోగా ఇంకా ఇలా అవమానిస్తున్నారని దుఃఖించారు. ప్రభుత్వ విధానాల పరంగా ఎలా విమర్శించినా భరిస్తాం కానీ వ్యక్తిగత ప్రతిష్ట దిగజారేలా ప్రవర్తిస్తే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు. ఇలాంటి ట్రోలింగ్స్ ను మీ తల్లి, చెల్లి హర్షిస్తారా అని మంత్రి సురేఖ కెటిఆర్ ను ప్రశ్నించారు. ఇలా చేస్తే కేటీఆర్ బట్టలు ఊడదీసి పరుగెత్తిస్తామని మంత్రి ఘాటుగా స్పందించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ మహిళల పై కానీ, సమాజంలోని ఏ మహిళ జోలికి వచ్చినా తీవ్ర చర్యలు తీసుకుంటామని, అంతుచూస్తామని మంత్రి సురేఖ హెచ్చరించారు. చేనేతలకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు.

## యువజన క్రీడోత్సవాలలో గురుకుల విద్యార్థినుల ప్రతిభ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** జిల్లా యువజన మరియు క్రీడలశాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా శనివారం పోతన విజ్ఞానపీఠం నందు జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా వరంగల్ తూర్పు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు బృందగానంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. బృందగానంలో ఎం జెడ్ సి 2 వైష్ణవి, బీకాం సి ఏ 2 లక్ష్మీప్రసన్న, ఎం ఎస్ టి సి ఎస్ 3 దీపిక, బిఎ 2 అనూష పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు జనవరిలో హైదరాబాదులో నిర్వహిస్తారని తెలిపారు. బిఎ 2 ఈ కావ్య కి పోయెట్రీ విభాగంలో తృతీయ బహుమతి, ఎం జెడ్ సీ 2 వైష్ణవికి పాటల పోటీలో ద్వితీయ బహుమతి, బీకాం సీఏ 3 డి సాహితీకి వక్తృత్వంలో ద్వితీయ బహుమతులను పొందారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక, వైస్ ప్రిన్సిపల్ డా. ఎం మమత మరియు అధ్యాపకులు అభినందించారు.

## వారి కుటుంబాన్ని వెంటాడిన మృత్యువు

-రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపీపీ మృతి

-భర్త సంవత్సరీకం తదనంతరం కాగానే భార్య మృతి



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బండం పుష్పలత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబాన్ని మృత్యువు వెంటాడింది.



హైదరాబాద్ వారి కుమారుడిని అమెరికాకు పంపడానికి వెళ్తున్న క్రమంలో ఉప్పల్ ఓఆర్ఆర్ రింగ్ రోడ్ పై ప్రయాణిస్తున్న క్రమంలో భారీ వర్షం కారణంగా కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో బండం పుష్పలత అక్కడికక్కడే మృతి చెందారు. కారును తన సొంత కొడుకు మనోహర్ నడుపుతుండగా కూతురు రశ్మిత మనవరాలు ఉన్నారు. బండం పుష్పలత భర్త బండం లక్ష్మారెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా బిఆర్ఎస్ లో ప్రముఖ నాయకుడుగా ఉండగా తన కొడుకు వివాహం నిశ్చయించుకొని వస్తుండగా భూపాలపల్లి వద్ద కారు ప్రమాదంలో మరణించి నేటికీ సంవత్సరం అయింది. ఇటీవలనే బొమ్మాపూర్ గ్రామంలో బండం లక్ష్మారెడ్డి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. సంవత్సరం గడవకముందే బండం పుష్పలత కూడా కారు ప్రమాదంలో యాదృచ్ఛికంగా మరణించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది.

## దేశ సంపద కొల్లగొట్టి ప్రజలపై భారాలు మోపడం సరికాదు

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):** దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెట్టి ప్రజలపై భారాలు వెయ్యడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజున బచ్చన్నపేట మండలం చిన్నరాం చర్ల గ్రామంలో సీపీఎం గ్రామ 8వ మహాసభ అన్నబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందు సీపీఎం జెండాను అబ్బాస్ ఆవిష్కరించి మహాసభను ప్రారంభించాడు. అనంతరం గ్రామంలో డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రజలపై తన నియంతృత్వం కొనసాగిస్తుందని విమర్శించారు. దేశంలో మోడీ అధికారంలో ఉన్నంత కాలం అంబానీ, ఆదానీలే అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ప్రపంచ కుబేరుల జాబితాలో పై స్థాయిల్లో కొనసాగుతున్నారని గుర్తుచేశారు. దేశ సంపదను కొల్లగోట్టి అంబానీ, ఆదానీలకు దోచిపెట్టి సామాన్య ప్రజలపై భారాలు వేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం ఆందోళనకరణమన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చినా ఒక్కసారి కూడా ప్రజలపై పడే భారాలను తగ్గించే ప్రయత్నం చెయ్యకపోవడం దారుణమన్నారు. దీనినిబట్టి మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఏ విధంగా అవలంభిస్తుందో తేటతెల్లమవుతుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారం కొచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలలో ముఖ్యమైన గ్యారంటీలు రైతు రుణమాఫీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు వంటి హామీ లు నేటి వరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దగ్గరికి కావస్తున్న ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరైనది కాదన్నారు. పేదల ఇండ్లు కూల్చేముందు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి నివాస గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. లిజిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని వారు అన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలకు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక పై చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని కావున మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బుర్రి సుధాకర్,రెండవ శాఖా కార్యదర్శి గ అన్నబోయిన రాజు లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,మండల కమిటీ సభ్యులు మిన్నలా పురం ఎల్లయ్య,రామగళ్ల అశోక్, నాయకులు, ఐల్లయ్య, బాల్ నర్సయ్య, మనోహర్, నాగరాజు, రవి, భిక్షపతి, కనకయ్య ,దయామని, స్వప్నశైలజ ,నరసింహ స్వామి, అంజన్ కుమార్, మల్లేశ్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.